దేశ జీడీపీ 6.5 శాతమే!

వచ్చే ఆర్థిక సంవత్సరం అంచనాల్లో ఎస్‌అండ్‌పీ కోత

న్యూఢిల్లీ, మార్చి 25: వచ్చే నెలతో మొదలయ్యే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను దేశ జీడీపీ వృద్ధిరేటు అంచనాల్లో ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ ఎస్‌అండ్‌పీ కోతలు పెట్టింది. రాబోయే ఆర్థిక సంవత్సరం భారత ఆర్థిక వృద్ధి 6.5 శాతానికే పరిమితం కాగలదని మంగళవారం పేర్కొన్నది. కాగా, ఆసియా-పసిఫిక్ (ఏపీఏసీ) రీజియన్‌లోని దేశాలు అమెరికా టారిఫ్‌లు, గ్లోబలైజేషన్ మార్పులకు ప్రభావితం కాగలవన్న అంచనాల మీదనే ఈ జీడీపీ కోతలకు ఎస్‌అండ్‌పీ వచ్చింది. ఇంతకుముందు ఈ అంచనా 6.7 శాతంగా ఉండటం గమనార్హం. ఇదిలావుంటే ఏపీఏసీ దేశాల్లో వడ్డీరేట్ల కోతలు ఇకముందూ కొనసాగుతాయని అభిప్రాయపడింది. ఇందులో భాగంగానే ఆర్బీఐ రాబోయే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును మరో 75-100 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చన్నది. చాలాకాలం తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన చివరి ద్రవ్యసమీక్షలో పావు శాతం రెపోరేటును ఆర్బీఐ తగ్గించిన విషయం తెలిసిందే.

ఎనర్జీ స్టోరేజీ మార్కెట్లోకి ప్యూర్

హైదరాబాద్, మార్చి 25: ఎలక్ట్రిక్ మొబిలిటీ సేవలు అందిస్తున్న ప్యూర్..తాజాగా విద్యుత్ స్టోరేజీ మార్కెట్లోకి అడుగుపెట్టింది. ప్యూర్‌పవర్ పేరుతో ఒకేసారి గృహ, కమర్షియల్, గ్రిడ్ విభాగాలకు చెందిన పలు రకాల ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, ఎండీ నిశాంత్ డొంగారి మాట్లాడుతూ..బ్యాటరీతో అనుసంధానం, కృత్రిమ మేధస్సుతో పనిచేయనున్న ఈ పవర్ ఎలక్ట్రానిక్స్ పరికరాలు పదేండ్ల వరకు ఎలాంటి మెంటనెన్స్ ఉండదని చెప్పారు. వీటితో పాటు వచ్చే ఏడాది ప్యూర్‌పవర్ గ్రిడ్ ఉత్పత్తులను వచ్చే ఏడాది మార్కెట్లోకి తేనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ఉత్పత్తులను విక్రయించడానికి వచ్చే ఏడాదిన్నరలోగా దేశవ్యాప్తంగా 300 టచ్‌పాయింట్లను నెలకొల్పబోతున్నట్లు చెప్పారు.

ఎన్‌సీసీకి 10,804 కోట్ల ఆర్డర్

NCC

న్యూఢిల్లీ, మార్చి 25: మౌలిక సదుపాయాల సంస్థ ఎన్‌సీసీ లిమిటెడ్ మరో భారీ ఆర్డర్లను చేజిక్కించుకున్నది. ప్రభుత్వరంగ సంస్థ బీఎస్‌ఎన్‌ఎల్ నుంచి రూ.10,804.56 కోట్ల విలువైన ఆర్డర్లు వచ్చినట్లు సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. ఈ ఆర్డర్‌లో భాగంగా భారత్‌నెట్ నెట్‌వర్క్‌కు సంబంధించి డిజైనింగ్, సప్లై, నిర్మాణాలు, ఇన్‌స్టాలేషన్, అప్‌గ్రేడేషన్, నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొంది. మధ్యప్రదేశ్‌తో పాటు ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో బీఎస్‌ఎన్‌ఎల్..భారత్ నెట్‌వర్క్ సేవలను విస్తరించనున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ రెండు ప్రాజెక్టులను వచ్చే మూడేండ్లపాటు నిర్మించాల్సి ఉండగా, పదేండ్లపాటు నిర్వహించాల్సివుంటుందని వెల్లడించింది.

కార్వీ స్టాక్ బ్రోకింగ్ రిజిస్ట్రేషన్ల రద్దు

S31

న్యూఢిల్లీ, మార్చి 25: కార్వీ స్టాక్ బ్రోకింగ్‌కు స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి షాకిచ్చింది. కంపెనీకి సంబంధించిన రెండు సంస్థలైన కార్వీ క్యాపిటల్ ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్, కేసీఏపీ ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌ల రిజిస్ట్రేషన్లను రద్దుచేసింది సెబీ. మార్కెట్ చట్టాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినందుకుగాను సెబీ ఈ నిర్ణయం తీసుకున్నది. కార్వీ క్యాపిటల్ లిమిటెడ్ ప్రమోట్ చేసినవే కార్వీ క్యాపిటల్ ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్, కేసీఏపీ ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్(ఏఐఎఫ్). సెబీ నిబంధనల ప్రకారం కేఎస్‌బీఎల్ వచ్చే ఆరు నెలల వరకు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించారదని హెచ్చరించింది. మరోవైపు, స్టాక్ మార్కెట్లో లిస్టైన ఏడు సంస్థలకు సెబీ గట్టి షాకిచ్చింది. మార్కెట్ నిబంధనలకు లోబడి వ్యవహరించకపోవడంతో ఏడు సంస్థలపై రూ.35 లక్షల జరిమానా విధించింది. వీరిలో శ్యామల్ కిశోర్ అగర్వాల్, పంకజ్ కుమార్ అగర్వాల్, విజయ కుమార్ చౌదరి, రాజ్ కుమార్ నేమాని, నినా నాగ్, శుభరాన్సు రాయ్ హెచ్‌యూఎఫ్, రతన్ లాల్ సిపానీ హెచ్‌యూఎఫ్‌లపై రూ.5 లక్షల చొప్పున జరిమానా విధించింది. ఏప్రిల్ 2014 నుంచి సెప్టెంబర్ 2015 మధ్యకాలంలో ఆయా కంపెనీల షేర్లను కృత్రిమంగా పెంచినట్లు తేలడంతో ఈ జరిమానా విధించింది.

ఎస్‌జీబీలు అట్టర్ ఫ్లాప్!

కేంద్ర ప్రభుత్వ అవగాహనా లోపం ఫలితం
ఖజానాపై రూ.1.12 లక్షల కోట్ల భారం
బంగారం ధర అంచనాలో వైఫల్యం
రిస్క్‌లో రిజర్వ్ బ్యాంక్ హామీ



దేశంలోకి పెరుగుతున్న బంగారం దిగుమతులకు కళ్లెం వేయడానికి, భౌతికంగా పసిడి కొనుగోళ్లకు చెక్‌పెట్టి.. పెట్టుబడులకు ఊతమివ్వడానికి మోదీ సర్కారు గొప్పగా తెచ్చిన పథకం సావరిన్ గోల్డ్ బాండ్లు భారీ వైఫల్యమేనా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి.

> *కేంద్ర ప్రభుత్వం మెడకు గుదిబండలాగే తయారైయ్యాయి మరి. ఎస్‌జీబీలతో ఏకంగా ఖజానాపై రూ.1.12 లక్షల కోట్ల భారం పడుతున్నదిప్పుడు.*

బంగారం ధరలపై తప్పుడు అంచనాలు, అవగాహనా లోపం వల్ల కేంద్రంతోపాటు రిజర్వ్ బ్యాంక్ కూడా రిస్క్‌లో పడుతుండటం ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నది.

న్యూఢిల్లీ, మార్చి 25: సంప్రదాయ నగల కొనుగోళ్లకు ప్రత్యామ్నాయంగా చూపుతూ సాధారణ మదుపరుల దగ్గర్నుంచి బడా ఇన్వెస్టర్లదాకా అందర్నీ ఆకట్టుకోవాలని సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)పై మోదీ సర్కారు చేసిన ప్రచారం అంతా రివర్సైంది. దేశ, విదేశీ మార్కెట్లలో పరుగులు పెడుతున్న బంగారం ధరలతో ఎస్‌జీబీల్లో పెట్టుబడులపై రాబడులు అమాంతం పెరిగిపోయాయి. గడవు తీరిన బాండ్లకు చెల్లిస్తూపోతే ఇప్పుడున్న ధరల ప్రకారం ఖజానాపై ఏకంగా రూ.1.12 లక్షల కోట్ల భారం పడుతుండటం గమనార్హం. అసలే స్టాక్ మార్కెట్ నష్టాలు, విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఒడుదొడుకుల సమస్యలతో తలలు పట్టుకుంటున్న కేంద్రానికి.. ఎస్‌జీబీల చెల్లింపులు తలకు మించిన భారంగానే పరిణమిస్తున్నదిప్పుడు. మరోవైపు ఈ దెబ్బకు సర్కారీ అప్పులు ఇంకా పెరగవచ్చన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి.

ఇదీ సంగతి..

బంగారం ధరలు రికార్డు స్థాయిల్లో కదలాడుతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా గత వారం 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి రేటు రూ.91,950ని తాకింది. దేశీయ మార్కెట్‌లో ఇదే ఆల్‌టైమ్ హై. దీని ప్రకారం చూస్తే 2017లో ఎస్‌జీబీలను కొన్న ఇన్వెస్టర్లకు లాభాల పంట పండినట్టే. ఈ ఏడాది అప్పుడు కొన్న బాండ్లే మెచ్యూరిటీకి వస్తున్నాయి. నాడు తులం రూ.29,667.50గా ఉన్నది. ఇంచుమించుగా ఈ ధరల సగటుపైనే అప్పటి ఇన్వెస్టర్లు గోల్డ్ బాండ్లను కొన్నారు. అయితే ఇప్పుడు తులం రూ.90,450గా ఉన్నది. అంటే మూడు రెట్లకుపైగా ధరలు పెరిగాయి. దీంతో అప్పుడు రూ.2,966 పెట్టి గ్రాము కొన్నవారికి కేంద్రం ఇప్పుడు రూ.9,045 ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే సదరు రూ.2,966పై వార్షిక వడ్డీ 2.50 శాతం చొప్పున అదనంగా చెల్లించాలి. ఈ లెక్కన ప్రతీ గ్రాముకు మొత్తంగా దాదాపు రూ.9,700 చెల్లించాలి. 2018, 2019లో ఎస్‌జీబీలను కొన్నవారికీ ఇంచుమించుగా ఇదే లాభం రానున్నది. ఆ రెండేండ్లూ గ్రాము ధర రూ.3,000-3,500 మధ్యే ఉన్నది. దీంతో ఇప్పుడున్న గరిష్ఠ ధరలకే లాభాలను ఒడిసి పట్టుకోవాలని ఇన్వెస్టర్లు భావిస్తే.. 2017 నుంచి 2019 వరకు కొన్నవారంతా బాండ్లను ప్రభుత్వానికి సమర్పించి నగదు చేసుకోవచ్చు. అదే జరిగితే ఖజానాపై ఒక్కసారిగా వేల కోట్ల రూపాయల భారం తథ్యం. మార్కెట్ ట్రెండ్‌ను చూస్తే ఇప్పట్లో ఈ ధరలు తగ్గేలా లేవు. ఇంకా పెరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. పైగా ఈ ఏడాది ఆఖరుకల్లా తులం లక్ష రూపాయలకు చేరుతుందన్న అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో ఎస్‌జీబీలను కొన్నవారికి కాసుల వర్షం ఖాయమే.

ఆర్బీఐ లెక్కల్లో...: గోల్డ్ బాండ్లలో ఎంతమంది పెట్టుబడులు పెట్టారు? అన్న వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) స్పష్టంగా విడుదల చేయలేదు. అయితే 2024 వార్షిక నివేదిక ప్రకారం ఈ పథకం ద్వారా రూ.72,274 కోట్లను కేంద్రం సమీకరించినట్టు తెలుస్తున్నది. ఇది 146.96 టన్నుల బంగారానికి సమానం. చివరిసారిగా గత ఏడాది ఫిబ్రవరిలో ఆర్బీఐ ఎస్‌జీబీలను అమ్మింది. ఇప్పటిదాకా మొత్తం 67 విడుతల్లో గోల్డ్ బాండ్లను జారీ చేసింది. కానీ ఇందులో 6 మాత్రమే ఇన్వెస్టర్లు సొమ్ము చేసుకున్నారు. ఈ క్రమంలో ఆ మిగతా 61 విడుతల్లో అమ్మిన బాండ్లు 132 టన్నుల గోల్డ్‌కు సమానమవుతున్నది. దీని విలువ మార్కెట్‌లో ఇప్పుడు బంగారం ధరలతో చూస్తే రూ.1.12 లక్షల కోట్లుగా తేలుతున్నది. ఇప్పటికే వీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన కేంద్రం.. ఈ చెల్లింపులు చేయాలంటే నెత్తి మీదున్న రుణ భారం ఇంకా పెరగక తప్పదు. మరోవైపు ఏమాత్రం తేడా వచ్చినా ఆర్బీఐ కూడా నమ్మకం పోగొట్టుకుంటుందన్న అభిప్రాయాలు నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

- **సావరిన్ గోల్డ్ బాండ్లు ప్రభుత్వ సెక్యూరిటీలు. 2015లో మొదలయ్యాయి. గ్రాముల్లో లెక్కిస్తారు. కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్బీఐ ఎస్‌జీబీలను జారీ చేస్తుంది. ఆసక్తిగల మదుపరులు నగదుతోనే కొనాల్సి ఉంటుంది. మెచ్యూరిటీ తీరిన తర్వాత నగదు రూపంలోనే తిరిగి చెల్లిస్తారు.**
- **వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు, ట్రస్టులు, యూనివర్సిటీలు, స్వచ్ఛంధ సంస్థలు ఎస్‌జీబీలను కొనవచ్చు. బ్యాంకులు, ఎంపికచేసిన పోస్టాఫీసులు, ఏజెంట్ల దగ్గర దరఖాస్తు ఫారాలు లభిస్తాయి.**
- **కనీస పెట్టుబడి ఒక గ్రాము. గరిష్ఠంగా 20 కిలోలు. పెట్టిన పెట్టుబడులపై వార్షిక ఫిక్స్‌డ్ వడ్డీ రేటు 2.50 శాతం. బాండ్ల కాలపరిమితి 8 ఏండ్లు. లాకిన్ పీరియడ్ 5 ఏండ్లు. ఎక్స్ఛేంజీలపై ఈ బాండ్లు ట్రేడ్ అవుతూ ఉంటాయి. అర్హతగల ఇతర మదుపరులకూ వీటిని బదిలీ చేసుకోవచ్చు.**
- **బాండ్లు జారీ చేయడానికి ముందు 3 రోజుల పాటు భారతీయ బులియన్, జ్యుయెల్లర్స్ అసోసియేషన్ ప్రకటించే 24 క్యారెట్ బంగారం రేట్ల సగటు ఆధారంగా ఎస్‌జీబీ ధరల్ని ఆర్బీఐ నిర్ణయిస్తుంది. వీటి ప్రకారమే కొనాల్సి ఉంటుంది. గడువు తీరిన బాండ్లకు చెల్లింపులూ ఈ రేట్ల సగటు ఆధారంగానే ఉంటాయి.**
- **బాండ్లపై ఆర్జించే వడ్డీ సొమ్ముకు ఆదాయ పన్ను చట్టం ప్రకారం పన్నులు వర్తిస్తాయి. అయితే టీడీఎస్, క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ ఉండవు. ఒకవేళ మదుపరి చనిపోతే వారి నామినీలు చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా రాబడులను క్లెయిం చేసుకోవచ్చు.**

ఇదీ ఎస్‌జీబీల కథాకమామీషు..

బంగారంతో భారతీయులకున్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైనది. సంపదగానేగాక గౌరవం, హోదాగానూ భావిస్తారు. ఈ క్రమంలోనే దేశీయ మార్కెట్‌లో గోల్డ్‌కు అంత డిమాండ్. దీనికి తగ్గట్టుగానే ఏటా దేశంలోకి 650-1,000 టన్నులు దిగుమతి అవుతున్నది. అయితే ఇందుకు డాలర్ల రూపంలో చెల్లించాల్సి వస్తున్నది. ఇది దేశంలో విదేశీ మారకపు నిల్వలను పడిపోయేలా చేస్తున్నది. 2015లో 34.32 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు.. 2024లో 45.54 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2019లో పసిడి దిగుమతులపై సుంకాన్ని 10 శాతం నుంచి 12.88 శాతానికి పెంచారు. 2022లో 15 శాతానికి తీసుకెళ్లారు. అయితే దిగుమతులు తగ్గినా స్మగ్లింగ్ పెరిగిపోయింది. వీటన్నింటి నేపథ్యంలోనే గత పదేండ్లుగా గోల్డ్ బాండ్లను కేంద్రం ప్రోత్సహిస్తూ వస్తున్నది. భౌతిక బంగారాన్ని కొనే బదులు.. బాండ్లను కొనండంటూ ప్రచారం చేసింది. దీంతో ఇన్వెస్టర్లు అంత కంతకూ ఆసక్తి చూపుతూ వచ్చారు. కానీ పెరుగుతున్న ధరలు.. ఈ బాండ్లను ప్రభుత్వానికి భారంగానే తయారుచేశాయి. నిజానికి ధరలు ఇంతలా పెరుగుతాయని ఊహించని కేంద్రం.. వీటిపై కేవలం 2.5 శాతం వడ్డీనే కాబట్టి రేట్లు ఎంత పెరిగినా లాభమేనని ఊహించింది. కానీ సీన్ రివర్సైంది.

ప్రారంభ లాభాలు ఆవిరి

స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్న సూచీలు

ముంబై, మార్చి 25: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఏడో రోజూ లాభాల్లో మునిగాయి. ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో చివర్లో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఫలితంగా స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నది. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 32.81 పాయింట్లు అందుకొని 78,017.19 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి 23,668.65 వద్ద నిలిచింది. బ్లూచిప్ సంస్థల షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో భారీ లాభాలను నియంత్రించగలిగాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. మార్కెట్లో అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, జొమాటో షేరు 6 శాతం వరకు నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా షేర్లు కూడా పతనం చెందాయి.

- రంగాలవారీగా చూస్తే కన్స్యూమర్ డ్యూరబుల్ 1.80 శాతం నష్టపోగా..రియల్టీ 1.51 శాతం, ఎనర్జీ 1.43 శాతం, మెటల్ 1.33 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.31 శాతం, టెలికం 1.39 శాతం చొప్పున పతనం చెందాయి.
- ఐటీ రంగ సూచీ 1.39 శాతం లాభపడగా, టెక్నాలజీ షేర్లు లాభాల్లో ముగిశాయి.
- గత ఆరు సెషన్లలో సెన్సెక్స్ 1,078.87 పాయింట్లు లేదా 1.40 శాతం, నిఫ్టీ 307.95 పాయింట్లు లేదా 1.32 శాతం లాభపడింది.

ఎఫ్‌ఐఐల 23 వేల కోట్ల పెట్టుబడులు

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు దేశీయ ఈక్విటీ మార్కెట్లోకి నిధులు కుమ్మరిస్తున్నారు. గడిచిన ఐదు సెషన్లలో రూ.23 వేల కోట్ల పెట్టుబడులు పెట్టారు. ఈ నెల 18 వరకు నిధుల తరలింపునకు మొగ్గుచూపిన ఎఫ్ ఐఐలు..వరుస పెట్టి భారీగా కొనుగోళ్లు జరుపుతున్నారు. దీంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. అయినప్పటికీ ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.1.49 లక్షల కోట్ల పెట్టుబడులను తరలించుకుపోయారు.

రూపాయి 11 పైసలు డౌన్

ముంబై, మార్చి 25: వరుగా ఏడు రోజులుగా పెరుగుతూ వచ్చిన రూపాయి మళ్లీ తిరోగమనబాట పట్టింది. ఫారెక్స్ మార్కెట్లో అనూహ్యంగా డాలర్‌కు డిమాండ్ నెలకొనడంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా మంగళవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 11 పైసలు పతనం చెంది 85.72 వద్దకు పడిపోయింది. దిగుమతిదారులు డాలర్‌ను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపడం, ఇతర కరెన్సీలు బలోపేతం కావడం కూడా రూపాయి పతనానికి కారణమని ఫారెక్స్ ట్రేడర్ వెల్లడించారు. 85.59 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 85.58 గరిష్ఠ స్థాయిని తాకింది. సోమవారం రూపాయి విలువ 37 పైసలు ఎగబాకి 85.61కి చేరుకున్న విషయం తెలిసిందే. గత ఏడు సెషన్లలో 154 పైసలు బలపడింది.



పసిడి నగదీకరణ స్కీం బంద్

న్యూఢిల్లీ, మార్చి 25: బంగారం నగదీకరణ పథకాన్ని (జీఎంఎస్) కేంద్ర ప్రభుత్వం ఆపేస్తున్నట్టు మంగళవారం ప్రకటించింది. బుధవారం నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో గోల్డ్ రేట్లు రికార్డు స్థాయిలో పలుకుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. కాగా, సెప్టెంబర్ 15, 2015న ఈ స్కీంను మోదీ సర్కారు పరిచయం చేసిన విషయం తెలిసిందే. గృహస్తుల వద్ద, సంస్థాగతంగా నిరుపయోగంగా నిల్వ ఉన్న బంగారాన్ని వినియోగంలోకి తీసుకురావడమే దీని లక్ష్యం. ఈ క్రమంలోనే గత ఏడాది నవంబర్‌దాకా 31,164 కిలోల పుత్తడిని కేంద్రం సేకరించింది. ఇక ఈ పథకంలో షార్ట్ టర్మ్ బ్యాంక్ డిపాజిట్ (1-3 ఏండ్లు), మీడియం టర్మ్ ప్రభుత్వ డిపాజిట్ (5-7 ఏండ్లు), లాంగ్ టర్మ్ ప్రభుత్వ డిపాజిట్ (12-15 ఏండ్లు) అనే మూడు రకాల స్కీములుంటాయి. వీటిలో ఇకపై మీడియం, లాంగ్ టర్మ్ ప్రభుత్వ డిపాజిట్లు నిలిచిపోతాయి. అయినప్పటికీ వీటి రిడెంప్షన్ కొనసాగుతుంది. మరోవైపు షార్ట్ టర్మ్ బ్యాంక్ డిపాజిట్‌ను బ్యాంకులు కొనసాగించే వీలున్నది.

BLOCKBUSTER 2వ వారం



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.15,2.15,6.15,9.15
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.00 AM, 2.00 PM
రాజధాని డీలక్స్ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.30,2.30,6.30,10.00

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.30,1.35,4.40,7.45,10.50
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.35,4.40,7.45,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,10.40,1.45,4.50,7.05,7.55,10.10,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.20,1.25,4.30,7.35,10.40
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 10.10,1.15,4.20,7.25,10.30
PVR ప్రెస్టిజ్ ప్లెమ్ - గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.15,10.20
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.40,1.45,4.50,7.55,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.10,1.15,4.20,7.25,10.30
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,1.05,4.10,7.15,10.20
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 11.00,2.05,5.10,8.15,11.20
Cinepolis టీఎస్‌ఆర్ - కొంపల్లి 12.00 1.00,4.05,6.25,7.10,9.30,10.15
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00,1.05,4.10,7.15,7.45,10.20
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.00,1.05,2.10,4.10,7.15,7.45,10.20,10.50
INOX ఎం.పీ.మాల్ - కాచిగూడ 10.10,1.15,4.20,7.30,10.40
INOX సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ 10.30,1.30,4.30,7.15,7.45,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.40,1.00,1.45,4.50,7.50,10.50
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ 10.40,1.45,4.50,7.55,11.00
మీరజ్ సినిమాస్ - ఐదీఏఎల్ 10.40,1.45,4.50,7.55,11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.40,1.45,4.50,7.55,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50
లక్ష్మీపరసింహ - మియాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
AMB ఎఎంబి ఎ/సి - మౌలాలి 10.00,1.00,4.00,7.00,11.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.20
GPR జీపీఆర్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.45,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.10,2.05,5.00,7.55,10.50
ఏషియన్‌రాధిక - కాప్రా 10.45,1.45,4.40,7.35,10.30
పీవీఆర్ ప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.00,4.20,7.15,10.30
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.35,1.05,4.30,7.20,10.30
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.10,2.00,4.30,7.30,10.30
టివోలి టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,4.50,7.50,10.50
శివగంగ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.30,9.30
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.30
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
పీవీఆర్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.25,10.20
జెపీ ఎ/సి - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత - ఆర్.సి.పురం
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర -కర్మన్‌ఘాట్
శ్రీసాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్
PVR పీవీఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టిజ్ ప్లెమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధ - శాలిబండ
Cinepolis టీఎస్‌ఆర్ ఎ/సి - కొంపల్లి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పీ.మాల్ - కాచిగూడ
INOX సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐదీఏఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీపరసింహ - మియాపూర్
AMB ఎఎంబి - మౌలాలి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
GPR జీపీ